## క్లుప్తంగా

### నర్సరీ పనులు పరిశీలన

ఖానాపూర్: మండలంలోని ఎర్వచింతల్, బీర్నంది గ్రామపంచాయతీల్లో చేపట్టిన నర్సరీ పనులను డీఆర్డీవో విజయలక్ష్మి గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా పనుల పురోగతి తోపాటు ఆయా గ్రామాల్లో చేపట్టిన గొర్రెల షెడ్ల పనులను తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ నర్సరీ పనులను శ్రద్ధతో పర్యవేక్షించా లని సిబ్బందిని ఆదేశించారు. గోపాల్, వాల్‌సింగ్, లక్ష్మణ్‌రావు, రమేశ్, రాజమౌళి పాల్గొన్నారు.

### పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న హరిత, సభ్యులు

భైంసాటౌన్: కేజీబీవీ నాన్‌టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రథమ మహాసభలను విజయవంతం చేయాలని అసోసియేషన్, ఐఎఫ్‌టీయూ నాయకులు ఎం.హరిత పిలుపునిచ్చారు. ఈనెల 11న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే కార్యక్రమానికి హాజరవాలని కోరారు. గురువారం పట్టణంలోని కేజీబీవీలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సునీత, సభ్యులు లక్ష్మి, గంగసాగర, రుక్మవ్వ, అనురాధ పాల్గొన్నారు.

### నేడు మండల సర్వసభ్య సమావేశం

లోకేశ్వరం: స్థానిక మండల పరిషత్ కార్యలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీపీ బి.లలిత ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు హాజరు కావాలని వారు కోరారు.

### పంటల సర్వే

నర్సాపూర్(జి): మండలంలోని బామిని(బి), గొల్లమాడ గ్రామాల్లో గురువారం క్లస్టర్ ఏఈఓలు రమ్య, గణేష్ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సాగు విస్తీర్ణం, పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. బామిని(బి)లో ఏఓ సాయికిరణ్ వెదజల్లే పద్ధతిలో సాగు చేస్తున్న వరి పంటను పరిశీలించారు.

### క్రికెట్ పోటీలు ప్రారంభం

ముధోల్: మండలంలోని విఠోలి తండాలో శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ క్రికెట్ పోటీలను ఎస్సై తిరుపతి ప్రారంభించారు. నిర్వాహకులు జాదవ్ అవినాష్, రాథోడ్ గోవింద్, జాదవ్‌బాలు, తదితరులు పాల్గొన్నారు.

కుంటాల : మండలంలోని దౌనెల్లి గ్రామంలో 11స్టార్ క్రికెట్ పోటీలను బీజేపీ నాయకులు పవార్ రామరావుపటేల్, ఎంపీపీ అప్క గజ్జారాం యాదవ్ ప్రారంభించారు. వైస్‌ఎంపీపీ మౌనిక, కోఆప్షన్ సభ్యుడు షేక్‌గౌస్, వెంగళ్‌రావు, శ్రావణ్, భూమన్న, దిలీప్ ఉన్నారు.

### నిందితులను శిక్షించాలి

నిర్మల్‌రూరల్: జిల్లా కేంద్రంలో ఇటీవల డాక్టర్ నరేన్‌పై దాడి చేసిన నిందితులను శిక్షించాలని కోరుతూ గురువారం ఆర్యవైశ్య ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు డీఎస్పీ జీవన్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. జిల్లా అధ్యక్షుడు పోలిశెట్టి విలాస్ గుప్తా మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న డాక్టర్‌పై, హాస్పిటల్ ధ్వంసం చేయడాన్ని సంఘం తరఫున ఖండిస్తున్నామని అన్నారు. మంత్రి శ్రీనివాస్‌గుప్తా, వెంకటరమణ, దయానంద్, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

### సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం



మాట్లాడుతున్న బొమ్మెన సురేశ్

ఖానాపూర్: కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేశ్ అన్నారు. గురువారం స్థానిక సమావేశంలో మాట్లాడారు. దేశవ్యాప్తంగా స్కీం వర్కర్ల సమస్యల పరిష్కారంలో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశామన్నారు. ఈనెల 6న దేశవ్యాప్తంగా చేపట్టే నిరసనలో అన్ని వర్గాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో నాయకులు శ్రీకాంత్, నాగరాజు, శేఖర్, రాజవ్వ, తదితరులు ఉన్నారు.

మామడ: ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం సీహెచ్‌ఓ లస్మన్నకు ఆశవర్కర్లు వినతిపత్రం అందించారు. స్కీం వర్కర్లకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సుగుణ, కవిత పాల్గొన్నారు.

### శబరికి తరలిన స్వాములు

కుంటాల : మండల కేంద్రం నుంచి గురువారం అయ్యప్ప భక్తులు శబరిమలకు తరలివెళ్లారు. ఉమామహేశ్వర ఆలయంలో పూజల అనంతరం గురుస్వామి గజేందర్ ఆధ్వర్యంలో స్వాములకు ఇరుముడులు కట్టారు. హరిప్రసాద్, ఉదయ్‌కుమార్, ఆకాష్, రవికుమార్, సిర్కార్ దేవిదాస్, రమేశ్ పాల్గొన్నారు.



మంచుతో కనిపించని శ్యామ్‌ఘడ్ కోట





## 'మంచు' దుప్పటి

జిల్లాలో చలితీవ్రత పెరిగింది. గురువారం ఉదయం 10 గంటలు దాటినా సూర్యుడు కన్పించకపోవడంతో పట్టణంలో జనసంచారం తగ్గింది. విద్యార్థులు స్వెట్టర్లు ధరించి పాఠశాలలకు వెళ్లారు. పొగమంచు కమ్ముకోవడంతో రోడ్డు కన్పించక రాకపోకలు సాగించేందుకు ప్రజలు ఇబ్బంది పడ్డారు. - సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

# ఆదర్శంగా సర్కారు బడి

- కార్పొరేట్‌కు దీటుగా సేవాలాల్‌తండా ప్రాథమిక పాఠశాల
- ఏటా పెరుగుతున్న విద్యార్థుల సంఖ్య
- ముగ్గురి నుంచి 55కు చేరిన వైనం
- సహకారం అందిస్తున్న వీడీసీ సభ్యులు, యువజన సంఘాల నాయకులు



పోషకులతో మాట్లాడుతున్న హెచ్‌ఎం



పాఠశాలలో ప్రార్థన చేస్తున్న విద్యార్థులు

లోకేశ్వరం: ఒకప్పుడు సర్కారుబడి అంటే.. టీచర్లు చదువు చెప్పరని, విద్యార్థులను పట్టించుకోకపోవడం, కనీస సౌకర్యాలు ఉండవు అనే అపవాదు ఉండేది. కాని ప్రస్తుతం పరిస్థితులు మారిపోయాయి. లోకేశ్వరం మండలం సేవాలాల్‌తండా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు కార్పొరేట్ ధీటుగా ఆంగ్లమాధ్యమంలో విద్యాబోధన చేస్తున్నారు. గ్రామస్తులు, యువజన సంఘాల ప్రోత్సాహం, దాతల సహకారంతో 2018లో ముగ్గురు విద్యార్థులుండగా.. ప్రస్తుతం వారి సంఖ్య 55కు చేరింది.

**ప్రధానోపాధ్యాయుడి చొరవతో..**

లోకేశ్వరం మండలంలోని సేవాలాల్‌తండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య లేక మూతపడే దశకు చేరుకుంది. 2018లో పాఠశాలకు బదిలీపై వచ్చిన ప్రధానోపాధ్యాయుడు ఎల్మల ప్రవీణ్‌కుమార్ విద్యార్థుల సంఖ్య పెంపునకు శ్రీకారం చుట్టారు. గ్రామస్తులతో సమావేశమై చదువు ప్రాధాన్యతను వివరించి తమ పిల్లలను సర్కారు బడికే పంపేలా ఒప్పించారు. దీంతో క్రమక్రమంగా విద్యార్థుల సంఖ్య పెరగగా వీడీసీ ఆధ్వర్యంలో ఒక వలంటీర్‌ను ఏర్పాటు చేసి ప్రతి నెలా జీతం ఇస్తున్నారు. విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో పాఠాలు బోధిస్తున్నారు. ప్రస్తుతం ఒక ఉపాధ్యాయుడు, ప్రధానోపాధ్యాయుడు, వలంటీర్ సేవలందిస్తున్నారు.

**క్రమశిక్షణ, ఆరోగ్యం, పరిశుభ్రతపై దృష్టి..**

విద్యార్థులు శారీరకంగా దృఢంగా ఉండేలా ప్రధానోపాధ్యాయుడు రోజూ తెల్లవారుజామున పాఠశాలకు వచ్చి వారితో వ్యాయామం చేయిస్తున్నాడు. తద్వారా విద్యార్థులకు స్వతాహాగా క్రమశిక్షణ అలవడుతోంది. ఇక్కడ ఎక్కువ మంది లంబాడాలు ఉండటంతో ప్రధానోపాధ్యాయుడు లంబాడా భాష నేర్చుకొని ఒకటి, రెండు తరగతుల విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు. హరితహారంలో భాగంగా పాఠశాలలో మొక్కలు నాటి సంరక్షిస్తున్నారు. రోగాల బారిన పడకుండా విద్యార్థులు పరిశుభ్రత పాటించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

**చేపడుతున్న పలు కార్యక్రమాలు..**

- పాఠశాల అభివృద్ధికి దాతలు, వీడీసీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు సహకారం అందిస్తున్నారు.
- ఇప్పటికే పాఠశాలకు టీవీ, ఆరు కుర్చీలు, నాలుగు ఫ్యాన్లు సమకూర్చారు.
- విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపేందుకు జాతీయ నాయకుల గొప్పతనం వివరిస్తూ వారి వర్ధంతి, జయంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.
- నమూనా ఎన్నికల నిర్వహణతోపాటు విద్యార్థుల్లో విజ్ఞానం పెంచేందుకు విహారయాత్రలు, పర్యాటక ప్రాంతాలకు తీసుకెళ్తున్నారు.

### ఆటలు ఆడిస్తున్నారు



ఉపాధ్యాయులు చదువు తోపాటు ఆటలు ఆడిస్తున్నారు. వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఎక్సర్‌సైజ్ చేస్తుండటంతో ఆరోగ్యంగా ఉంటున్నాం. దీంతో మాకు క్రమశిక్షణ అలవడుతోంది. ప్రత్యేక తరగతులు కూడా నిర్వహిస్తు న్నారు. - వందన, ఐదోతరగతి

### అందరి సహకారంతో..



ప్రతి విద్యార్థికి ప్రాథమిక దశ చాలా కీలకం. పాఠశాల అభివృద్ధిలో అందరి సహకారం మరువలేని ది. విద్యార్థులకు ఆటల తోపాటు విలువలతో కూడిన విద్య అందిస్తున్నాం. దీంతో పాఠశాలకు వచ్చేవారి సంఖ్య పెరుగుతోంది.
- ప్రవీణ్‌కుమార్, ప్రధానోపాధ్యాయుడు

### మరిన్ని సౌకర్యాలు కల్పించాలి



ఎప్పటికప్పుడు తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి పిల్లల భవిష్యత్తు గురించి చర్చిస్తాం. ఇప్పటికే గ్రామస్తులంతా సర్కారు బడికే విద్యార్థుల ను పంపాలని నిర్ణయించాం. ప్రభుత్వం మరిన్ని సౌకర్యాలు కల్పించాలి.
- రాథోడ్ అరవింద్, ఎస్‌ఎంసీ చైర్మన్

# పాఠశాలలు పరిశీలించిన అధికారులు

లక్ష్మణచాంద: పీఎం శ్రీ(ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకం ద్వారా ఎంపికైన సోన్ మండలంలో సోన్ ఉన్నత పాఠశాల, సిద్దిలకుంట ప్రాథమిక పాఠశాలలను పీఎం శ్రీ జిల్లా బృందం అధికారులు పరిశీలించారు. ఈ పథకం కింద ఎంపికైన పాఠశాలకు ప్రతి సంవత్సరం రూ.40 లక్షల చొప్పున ఐదేళ్లు కేటాయించి అన్ని వసతులు సమకూర్చనున్నారు. కార్యక్రమంలో బృందం సభ్యులు గజ్జారాం, తొడిశెట్టి పరమేశ్వర్, ఉపాధ్యాయులు రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.



కుంటాల: పెంచికల్‌పాడ్ పాఠశాలలో వసతులు తెలుసుకుంటున్న సభ్యులు

కుంటాల : మండలంలోని ఓలా తెలుగు, ఉర్దూ మీడియం, పెంచికల్‌పాడ్ ప్రాథమిక పాఠశాలల తోపాటు కుంటాల ఆదర్శ పాఠశాలలలను పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన విషయం తెలిసిందే. కాగా గురువారం నోడల్ అధికారులు ముత్యం, నర్సయ్య, గంగాధర్ పాఠశాలలో వసతులను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదికలు పంపారు.

ముధోల్: పీఎం శ్రీ పథకం కింద తాత్కాలికంగా మండలంలో ఏడు పాఠశాలలు ఎంపికయ్యాయి. అవి ముధోల్‌లోని నయాబాది ఉర్దూ మీడియం పాఠశాల, కసబ్‌గల్లీ ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాల, బస్టాండ్ సమీపంలోని ప్రాథమిక పాఠశాల, ఎడ్‌బిడ్‌లోని ప్రాథమిక పాఠశాల, చించాల ప్రాథమిక పాఠశాల, తరోడాలో ఉర్దూ, తెలుగు మీడియం ప్రాథమిక పాఠశాలలను మండల స్థాయి కమిటీ సభ్యులు పరిశీలించారు. వివరాలతో ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి జి.మైసాజీ, ఎఫ్‌ఎల్‌ఎస్ నోడల్ అధికారి నర్సింగ్‌రావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# 'బీజేపీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి'

లక్ష్మణచాంద: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దళితమోర్చా జిల్లా అధ్యక్షుడు రాచకొండ సాగర్ అన్నారు. గురువారం సోన్ మండలం సాకెర గ్రామంలో మండలంలోని బీజేపీ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మ్యాక ప్రేమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి అశోక్, నరేష్, సంతోష్, ముత్యం, వెంకటేష్, నితిన్, సాయేందర్, చరణ్ పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్‌కు వీఆర్‌ఎస్ తప్పదు**

కడెం: బీఆర్‌ఎస్‌కు వీఆర్‌ఎస్ తప్పదని.. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఖానాపూర్ నియోజవర్గ పాలక్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని హరిత రిసార్ట్స్‌లో



కడెంలో మాట్లాడుతున్న శ్రీరామ్

ప్రభారి నీలం రాజుతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈనెల 7న ఖానాపూర్ సీఎం రావు గార్డెన్‌లో అమిత్‌షా, జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వర్చువల్ సమావేశానికి ఏర్పాట్లు చేశామని.. నియోజవర్గంలో అన్ని మండలాల బూత్ అధ్యక్షులు, శక్తి ఇన్‌చార్జులు, నాయకులు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ జానుబాయి, హరినాయక్, తలారి రాజేందర్ గంగాధర్, రాజేందర్‌నాయక్, గోపాల్‌రెడ్డి ఉన్నారు.

**వర్చువల్ సమావేశం జయప్రదం చేయాలి**

సారంగపూర్: జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఈనెల 7న జరిగే జేపీ నడ్డా వర్చువల్ సమావేశానికి శక్తి కేంద్రాల ఇన్‌చార్జులు హాజరై జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయకులు డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కౌట్ల(బి) గ్రామంలో శాంతినగర్ కాలనీలో గురువారం శక్తి కేంద్రాల మండల ఇన్‌చార్జులతో సమావేశం అయ్యారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు విలాస్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు సాగర్, ఒడిసెల శ్రీనివాస్, తేజు, తిరుమల చారి, తదితరులు ఉన్నారు.

## ఇళ్ల నిర్మాణానికి సాయం అందించాలి

భైంసాటౌన్: పట్టణంలోని కుబీర్‌రోడ్డు పక్కన పేదలకు కేటాయించిన స్థలంలో వారు ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం రూ.మూడు లక్షల చొప్పున ఆర్థికసాయం అందించాలని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి కోరారు. గురువారం జిల్లా కేంద్రంలో బాధితులతో కలెక్టర్‌ను కలిసి విన్నవించారు. నీటి కుళాయిలు, సీసీ రోడ్లు వేయించాలని కోరారు. రాజు, గాదె విలాస్, మురళి, నాయకులు ఉన్నారు.



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షురాలు రమాదేవి

## సైబర్ మోసాల బారిన పడొద్దు

భైంసారూరల్: ప్రస్తుతం సెల్‌ఫోన్, కంప్యూటర్ల వినియోగం పెరిగిందని.. సైబర్ మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఏఎస్సై గంగారాంనాయక్ అన్నారు. గురువారం మండలంలోని దేగాం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోలీసులు ఈవ్‌టీజింగ్, పోక్సో చట్టాలు, సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయుడు వినోద్, పోలీసులు సాలర్, శ్రీధర్ రెడ్డి, సంతోశ్, ఉపాధ్యాయులు ఉన్నారు.



### అటెన్షన్ ప్లీజ్.. కేజీబీవీలో పందుల బెడద



కడెం: మండల కేంద్రంలోని కేజీబీవీ ఆవరణలో ఊర పందులు సంచరిస్తుండటంతో విద్యార్థినులు భయాందోళనకు గురవుతున్నారు. ఆవరణలో తరచుగా పందులు తిరుగుతుండటంతో రోగాల బారిన పడుతున్నామని, అధికారులు స్పందించి వీటి బెడద నివారించాలని వారు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి: మునీరుల్‌హసన్, కార్యదర్శి, కడెంపెద్దూర్, ఫోన్:8331023798

# బాధ్యతలు స్వీకరించిన అధికారులు



లక్ష్మణచాందలో ప్రత్యూషను సన్మానిస్తున్న సిబ్బంది

లక్ష్మణచాంద: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రెండో వైద్యురాలిగా ప్రత్యూష గురువారం బాధ్యతలు స్వీకరించారు. వైద్యుడు శ్రీకాంత్, సిబ్బంది ఆమెకు స్వాగతం పలికి సత్కరించారు. వైద్యులు శ్రీమంత్, వైష్ణవి పాల్గొన్నారు.

**మామడ ఎంపీడీవోగా రమేశ్**



మామడ: మామడ మండల ఎంపీడీవోగా రమేశ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డెప్యూటేషన్‌పై ఎంపీడీవోగా విధులు నిర్వర్తించిన మల్లేశం ఖానాపూర్ ఎంపీడీవోగా వెళ్లారు. ఈసందర్భంగా పంచాయతీ కార్యదర్శులు నూతన ఎంపీడీవోకు పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ లింగారెడ్డి, సర్పంచ్‌లు హన్మాగౌడ్, భూమేశ్వర్ పాల్గొన్నారు.

**ఖానాపూర్ ఎంపీడీఓగా మల్లేశ్**



ఖానాపూర్: ఖానాపూర్ ఎంపీడీఓగా బాలే మల్లేశ్ గురువారం తిరిగి బాధ్యతలు స్వీకరించారు. కొద్ది నెలల కిందట మామడ మండలానికి డెప్యూటేషన్‌పై వెళ్లిన ఆయన స్థానంలో నర్సాపూర్(జి) ఎంపీడీఓ వనజ ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించారు. కాగా మల్లేశ్ తిరిగి ఖానాపూర్ ఎంపీడీవోగా రావడంతో వనజ సైతం నర్సాపూర్(జి) ఎంపీడీఓగా వెళ్లిపోయారు. ఈ సందర్భంగా మల్లేశ్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల ద్వారా పరిష్కారం కాని సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు.

# ఐడీసీ చైర్మన్‌ను కలిసిన గ్రామస్తులు

లక్ష్మణచాంద: రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధిశాఖ(టీఎస్ఐడీసీ) చైర్మన్‌గా హైదరాబాద్‌లోని తన చాంబర్‌లో బాధ్యతలు స్వీకరించిన సముద్రాల వేణుగోపాలచారిని గురువారం సోన్ మండలం న్యూవెల్మల్ గ్రామస్తులు కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. చెందిన తమ గ్రామవాసి ఐడీసీ చైర్మన్ కావడం తమకు సంతోషంగా ఉందన్నారు. నాయకులు అంకం శ్రీనివాస్, కిరణ్‌రావు, రాము, నర్సయ్య, రహీం, దొడ్ల నర్సయ్య, గంగాధర్, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



పుష్పగుచ్ఛం అందిస్తున్న న్యూవెల్మల్ గ్రామస్తులు

## సంక్షిప్త వార్తలు

**వార్షికోత్సవ పోస్టర్ ఆవిష్కరణ**

ఖానాపూర్: పట్టణంలోని శ్రీవీరాంజనేయ శివసాయి సమాజ్ జంగల్ హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 24న నిర్వహించే సాయిబాబా ఆలయ వార్షికోత్సవ పోస్టర్లను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతరకు సంబంధించి విషయాలతోపాటు కొబ్బరికాయ, లడ్డూ వేలం అంశాలపై చర్చించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు అంకం రాజేందర్, సభ్యులు ప్రదీప్, రాజేశ్వర్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, అశోక్‌రావు, మల్లయ్య, గంగాధర్, ప్రవీన్, నారాయణరావు ఉన్నారు.

**భూమిపూజ**

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని సోఫీనగర్ శ్యామ్‌గడ్ వద్ద గురువారం జిల్లా చాత్తాద శ్రీవైష్ణవ సంఘ భవనానికి భూమిపూజ చేశారు. ఈసందర్భంగా జిల్లా డివిజన్ గౌరవాధ్యక్షులు దాస్యం లింబగిరి, టి.నారాయణ మాట్లాడారు. జిల్లా, డివిజన్ అధ్యక్షుడు మధుసూదన్, కృష్ణస్వామి, తిరునగరి లక్ష్మణస్వామి, మనోహరస్వామి, సుదర్శన్, కృష్ణమూర్తి, వెంకటరమణ, శ్రీనివాస్, ప్రశాంత్ పాల్గొన్నారు.

**భగవంతుడి దృష్టిలో అందరూ సమానమే**

కుభీర్: పేద, ధనిక తేడా లేకుండా భగవంతుడి దృష్టిలో అందరూ సమానమేనని పలువురు పేర్కొన్నారు. మండలంలోని పాంగ్ర వద్ద గతేడది ఆధ్యాత్మికవేత్త పులాజీబాబా ధ్యాన కేంద్రం నిర్మాణానికి భూమిపూజ చేయగా గురువారం ధ్వజారోహణ చేశారు. హారతి కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో నిర్మల్, నాందేడ్, పాంగ్ర, పల్సి, కుంబి గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

**పంచాయతీలకు నిధులు విడుదల చేయాలి**

నిర్మల్‌టౌన్: గ్రామపంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని టీజేఎస్ జిల్లా ఇన్‌చార్జి కంతి మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో గురువారం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జమ చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించడం సరికాదన్నారు. సర్పంచ్‌లు ఇబ్బంది పడుతున్నారని.. నిధులు విడుదల చేయకుంటే రాష్ట్ర ప్రభుత్వంపై యుద్ధం ప్రకటిస్తామని హెచ్చరించారు. టీజేఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సర్దార్ వినోద్ కుమార్, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల అధ్యక్షులు తిలక్‌రావు, అడే సునీల్, దిలీప్, రమేష్, ప్రసాద్, విలాస్, మనీశ్, అనిల్ పాల్గొన్నారు.

### సన్మానం

ఖానాపూర్: పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేసి బదిలీపై వెళ్తున్న ఎస్కే మొయిన్‌ను గురువారం సీఐ అజయ్‌బాబు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్సై శంకర్, పలువురు సిబ్బంది ఉన్నారు.